# అజంతా

**శ్రీ కొండముది హనుమంతరావు**

ఇప్పటిదాకా ఆఫీసులో అంకెలతో కుస్తీపట్టి ఐదు గంటలకు రోడ్డుమీదికి వచ్చి సిగరెట్టు వెలిగించుకుని ఏదో ఆలోచిస్తూ నడుస్తున్నపుడు—ఎదురుగా వస్తున్న యిరవైయేళ్ళ సుందరి జేబులోంచి పర్సు ధైర్యంగా—ఎంతో చనువూ, ఆత్మీయతా గల స్నేహితురాలిగా — తీసుకుని తన అడ్రెస్ రాసిన కాగితం చేతిలోపెట్టి ఎర్రని పెదిమలమధ్య ఓ క్షణం—ఒక్క క్షణం—తెల్లని నవ్వును మెరిపించి "ఆరింటికి వస్తారు కదూ?" అని కోయిల కంఠంతో ప్రశ్నించి వివరించి సందులోకి మాయమయిపోతే ఎలా ఉంటుంది? — చెప్పలేం. అందరూ ఒకే విధంగా "ఫీల్" అవరు. కొందరు నిశ్చేష్టులై, రెండు నిమిషాలకు తేరుకొని, పర్సు పోతేపోయిందిలే ఆ అడ్రెస్ (అది నిజమైనదో, తప్పుదో—అదొక అనుమానం)కి పోతే ఏమవుతుందో అని భయపడి యింటికి పోతారు.

కాని ప్రకాష్‌లాంటి వాళ్ళు ధైర్యంగా రాత్రి ఆరింటికి సరిగా ఆ అడ్రెస్‌కి పోతారు.

నిజంగా అది అడ్వెంచర్!—శృంగారంతో కూడిన అడ్వెంచర్! కాని అలాంటివి జరగటం చాలా అసంభవం! ఎక్కడో కథల్లోనో ... సినిమాల్లోనో తప్ప అలాంటివి కనపడవు. కాని పెద్ద పెద్ద నగరాలలో—రోడ్డు మీద పోతూ తెలియకుండానే ప్రక్కనే ఉన్న మేడ చూస్తాడు. కిటికీలోంచి ఒక సుందరవదనం కన్పించి మనోఫలకం మీద పీఠం వేసుకుని మనసులో అదొక విధమైన కలతను కల్గిస్తుంది...తలుపులు బిగించిన యింట్లోనుంచి ఓ స్త్రీ ఆర్తనాదం వినిపిస్తుంది..రెండో ఆట చూసి యింటికి తీసికెళ్ళమని రిక్షా ఎక్కి కూర్చుంటే తెలియని యింటిముందర ఉంటాడు. కండలు బలిసి మీసాలు పెంచిన ఒక రౌడీ జబ్బ పట్టుకుని దగ్గర ఉన్న డబ్బులు లాక్కుంటాడు.... ఎన్నెన్నో విషయాలు జరుగుతుంటయ్. కాని వాటిని గురించి ఆలోచించేవాళ్ళు .... ఆలోచించి అందులోని సాహసాన్ని రుచి చూసి ఆ ఆనందాన్ని అన్వేషించేవాళ్ళు చాలా తక్కువ. చివరికి ఎప్పుడో పెద్ద వాళ్ళయాక బాధ పడతారు. జీవితంలో ఒక్క అడ్వెంచరయినా చెయ్యలేదే!—అని.

ప్రకాష్ అలాంటి అవకాశం వచ్చినపుడు ఆ అవకాశాన్ని జారవిడుచుకోడు. అసలు స్వతహాగానే అతను అడ్వెంచరస్ స్పిరిట్ గలవాడు. పైగా ఈమధ్య యీనాటి డిటెక్టివ్ సాహిత్యాన్ని—దేశీయ సరుకు, విదేశీయ సరుకు అంటూ యిక్కడ అతనికా భేదం ఏమీ లేదు.—బాగా చదివాడు. చదివి జీర్ణం చేసుకున్నాడు. ఫలితంగా యిప్పటికి రెండుసార్లు రెండు రాత్రులు పోలీస్ స్టేషన్లో గడిపాడు. దాంతో అతనిలో ఆ అడ్వెంచరస్ స్పిరిట్ ద్విగుణీకృతమయింది.

ఆ సాయంత్రం ఆఫీసునుంచి వస్తున్నాడు. హాస్పిటల్ జోన్ దాటి పది గజాలు వచ్చేసరికి అతని కళ్ళు చూపు నిలపలేకపోయినయ్...రంగు రంగుల గ్యాస్ బల్బులు ఉండుండి ఒకదాని తర్వాత ఒకటిగా వెలుగుతున్నయ్. డీప్ ఆరంజ్ కలర్...నల్లని అరంగుళాల వెడల్పున బార్డరూ—జార్జెట్ చీర....కాఫీ రంగు బాక్‌గ్రౌండుగా ఆకుపచ్చ గళ్ళ సిల్కు బ్లౌజూ—పదహారూ, పదిహేడూ సంవత్సరాల అందమయిన అమ్మాయి రబ్బరు బొమ్మ షో రూమ్‌లో పెట్టి ఉన్నది.

ప్రకాశ్ స్వతహాగానే ఎడ్వెంచరస్ స్పిరిట్ గలవాడు. పైగా ఈనాటి డిటెక్టివ్ సాహిత్యాన్ని దేశీయ సరుకు విదేశీయ సరుకు అంటూ భేదం లేకుండా బాగా చదివి జీర్ణం చేసుకొన్నాడు. ఫలితంగా రెండు రాత్రులు పోలీస్ స్టేషన్ లో గడిపాడు.

షాపు కొత్తగా పెట్టారు కాబోలు!—ఓ నల్లని లావు మనిషి ఆ షాపుముందు నిల్చుని కాగితాలు పంచుతున్నాడు.

ప్రకాష్ యిలాంటి ప్రచారాల్ని రోజూ చూస్తూ ఉంటాడు. నిన్న అక్కడెక్కడో...యివ్వాళ ఇక్కడ. రేపింకో చోట! వాళ్ళిచ్చే కాగితాలు—అందుకనే—తీసుకోడు. కాని ఆ రోజు మాత్రం ఆ నల్లని లావు మనిషి ప్రకాష్ చేతిలో ఓ కాగితం తురిమాడు. ప్రకాష్ తీసుకోక తప్పలేదు.

"ఏమిటా యీ మనిషి చొరవ?"—అని ఆలోచిస్తూ నాల్గు గజాలు నడిచి అనాలోచితంగా ఆ కాగితం చూశాడు. తెల్లగా ఉన్నది. వెనక్కి తిప్పి చూశాడు.

ఎర్ర సిరాతో ఆ తెల్లని కాగితంమీద నాలుగే నాల్గక్షరాలు ముత్యాల్లాగా రాసి ఉన్నయ్. కుదురుగా చూడటానికి ఎంతో ముచ్చటగా ఉన్నయ్!

— అజంతా

ప్రకాష్‌కి ఆశ్చర్యం కల్గింది. అర్థం కాలేదు. తెల్లబోయాడు. అతని ముందే పోతున్న మనిషి ఆ షాపుదగ్గిర నల్లని లావుమనిషి యిచ్చిన కాగితాన్ని చదువుకుని క్రింద పారేశాడు. ప్రకాష్ ఆ కాగితాన్ని తీసి చూశాడు. కొత్త షాపు పేరు.. ఏ ఏ రకాల బట్టలు దొరికేది రాసిఉంది. ప్రకాష్ మరీ ఆశ్చర్యపోయాడు. ఆ నల్లని లావుమనిషి తనకో కాగితం యిచ్చాడు. తనముందు పోతున్న మనిషికి వేరే కాగితం యిచ్చాడు. తన కాగితంలో ఉన్నది నాలుగే నాలు గక్షరాలు—అజంతా. ఎర్ర సిరాతో రాసి ఉన్నయ్. రెండో కాగితంలో షాపు పేరూ... వివరాలూ ముద్రించి ఉన్నయ్.

"ఏమి టిది?"

"దీని భావమేమి తిరుమలేశ?"

ఒక ఆలోచన తట్టింది.

వెంటనే పక్క గొందిలోంచి పది గజాలు నడిచి మళ్ళీ మెయిన్‌రోడ్డు మీదికి వచ్చాడు. కొత్త షాపు దగ్గర కొచ్చేసరికి ఆ నల్లని లావుమనిషి ప్రకాష్‌కి వో కాగితం అందించాడు. నాలు గడుగులేసి కాగితం చూసుకున్నాడు. దానిమీద అంతే! నాలుగే నాలు గక్షరాలు—అజంతా.

క్రింద ఫుట్‌పాత్‌మీద పడిఉన్న నాలుగయిదు కాగితాలు తీసి చూశాడు. షాపు విషయం ఉంది.

'ఇదేదో ఆలోచించవలసిన విషయమే''

వెనక్కి తిరిగి ఆ షాపుదగ్గరికే వచ్చాడు. ఆ నల్లని లావుమనిషి యింకా అక్కడే నిల్చుని వచ్చే పోయే వాళ్ళకు కాగితాలు పంచిపెడుతూ ఉన్నాడు.

ఈసారి ప్రకాష్‌ని చూసి నవ్వుగా నవ్వాడు. అంతే! కాని కాగితా లేమీ అందియలేదు. నీకోసమే ఎదురు చూస్తుంటాను—అన్నట్లుగా ధ్వనించింది ఆ నవ్వు! ఆ నాల్గక్షరాల అర్థం ఏమయినా కానీ యింకి—ఆ నల్లని లావుమనిషి తనకి రెండుసార్లు నాల్గక్షరాలు రాసివున్న కాగితం అందించటానికి నిర్ణయించుకున్నాడు; కోరుకున్నాడు.

ఎందు కని?

తనలోని "అడ్వెంచరస్ స్పిరిట్" మూశాడు. తను ప్రైవేట్ డిటెక్టివ్ అని తెలుసుకున్నాడు. తెలివిగలవాడు.

రెండు నిమిషాలాలోచించాడు—సూక్ష్మబుద్ధితో. చదివిన డిటెక్టివ్ నవలలన్నీ గుర్తుకు తెచ్చుకున్నాడు.

ఆ మనిషి ప్రకాష్‌వంక చూస్తూ వేలు వెనక్కి చూపించాడు.

మూడంతస్థుల మేడ.

క్రింద కాఫీ హోటలు..కిరాణా మార్కెట్... కొత్తగా పెట్టిన యీ బట్టల షాపూ.

మొదటి అంతస్తులో బట్టల షాపులూ... మెడికల్ షాపులూ.

రెండవ అంతస్తులో—వరండాల్లో క్యాంప్ కాట్లూ, బూజాలూ, కాలేజీ స్టూడెంట్స్ లాడ్జిన్ గోలలు!

మూడవ అంతస్తుకి పోయాడు. వరండాలో మూడు లైట్లు ఉన్నాయ్—ఆ చివర ఒకటి. మధ్యలో ఒకటి. ఈ చివర మెట్లదగ్గర ఒకటి.

ఈ చివరి మెట్లదగ్గరి లైట్లు వెలుగులో అజంతా మందిరులని చెక్కిన ద్వారం కన్పించింది. తలుపు తట్టబోయి ఓ క్షణం ఆగాడు.

జేబులోంచి రెండు కాగితాలు తీసి మళ్ళీ ఓసారి చూసుకున్నాడు. ఆ నల్లని లావుమనిషి నవ్విన నవ్వు తిరిగి కళ్ళముందు మెరిసింది—క్షణంపాటు. ఆ "అజంతా" అంటే యీ గదే.

తలుపు తట్టాడు.

ఈ గదిలో ఏమయినా ఉండవచ్చు. పేకాట గాళ్ళు....త్రాగుబోతులు...లక్షాధికారి కాళ్ళు కట్టి విలునామా మీద తమ కా ఆస్తి అంతా లభించేలా సంతకం పెట్టించుకునే రౌడీలు—ప్రకాష్ వూహించు కున్నాడు..వాళ్ళలో ఎవరో ఒక రుండవచ్చును. వాళ్ళ అమానుషకృత్యాలకు తన తలుపు తట్టిన శబ్దం ప్రతిబంధకం. ఎంతగానో గర్వపడ్డాడు. అంతెత్తు పెరిగాడు. రేపటి పేపర్లో వార్త—ప్రైవేట్ డిటెక్టివ్ ప్రకాష్.....

తలుపు తెరుచుకుంది.

ఇరవయ్యేళ్ల అందమయిన అమ్మాయి—సన్నగా బక్కపల్చగా, బలహీనంగా—లోపలికి పీక్కుపోయిన కళ్ళు. గడియతీసి క్రింద పడబోయింది. ప్రకాష్ పట్టుకున్నాడు. పట్టుకుని పక్కగా గోడ పక్క ఉన్న మంచంమీద పడుకోబెట్టాడు.

గది చుట్టూ కలియ చూశాడు. బీదతనం ఉట్టి పడుతున్నది. పదహారణాల పేదరికం ప్రతిఫలిస్తున్నది.

తలుపు గడియ బిగించాడు. ఏం చేయాలి? స్పృహ రావాలంటే ఇది మూర్ఛ! జేబుగుడ్డ తీసి విసిరాడు. శ్రమ ఫలించింది. కళ్ళు తెరిచి అతన్ని చూసింది.

నీలాకాశంలోకి చూస్తున్నట్లుగా ఒంకర తిరిగిన జుట్టూ...అమాయకంగా నవ్వే నల్లని కళ్ళు—ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాయి. కాని మొహం మాత్రం పాలిపోయింది.

అతని మొహంలోకి చూసి నీరసంగా నవ్వింది.

"మూర్ఛ పోయానా! ఆశ్చర్యపడాల్సిన విషయం కాదు. మూడు రోజులనుంచీ తింటానికి ఏమీలేదు.

"నిజంగా! దారుణం" అని ఓ నిముషం ఆగి—

"గ్లాసేమీ లేదా" అంటూ చుట్టూ చూశాడు. ఆ అమ్మాయి గ్లాసు చూపించింది.

"ఇప్పుడే వస్తా" అంటూ దబదబా క్రిందికి పోయాడు—తలుపు తీసుకుని.

మేడ క్రింద ఉన్న హోటలునుంచి అన్నం, కూరా, పప్పు వేరు వేరుగా పొట్లాలు కట్టించి, గ్లాసులో పెరుగుపోయించుకుని పది నిముషాల్లో పైకి వచ్చాడు.

తలుపు గడియ బిగించి, గదికి మూలగా స్టూల్ మంచం దగ్గరకు తెచ్చి, తెచ్చిన అన్నాన్ని ఆ స్టూల్‌మీద ఉంచి "తిను" అన్నాడు.


పిచ్చిగా తిన్నదన్నీ. కొంతబలం వచ్చింది. కళ్ళలో ఆశ జనించింది. మెల్లగా—తన కథ చెప్పింది. మామూలు కథే! పత్రికల్లో చదివే కథ.


మిల్లు యజమానిదగ్గర టైపిస్టు. యజమాని అసభ్యమైన కోర్కె కోరాడు. నిరాకరించింది. ఉద్యోగం వూడింది....వేరే ఎక్కడా ఉద్యోగం దొరకలేదు. మూడు రోజులయింది అన్నం తిని. నీరసం వచ్చి పడిపోయింది—అంతలోకే తలుపు తట్టాడు ప్రకాష్—ప్రైవేట్ డిటెక్టివ్ ప్రకాష్!

"ఇదంతా వింటుంటే..." ప్రకాష్ త పవిత్రహృదయ అనుభూతి వెలిబుచ్చబోతుంటే—

"చాలా భయంకరంగా ఉంది" అని ఆ అమ్మాయి అన్నది.

"బంధువులు గానీ, స్నేహితులు గానీ యీ వూళ్ళో ఎవరూ లేరా?"





రష్యన్ సర్కస్ ప్రారంభ దృశ్యం

"నా" అన్నవా రెవ్వరూ లేరు.

"నేనూ ఒంటరివాణ్ణే."

"నాకు చాలా సంతోషంగా ఉంది" వెంటనే సమాధానం యిచ్చింది.

ఆ అమ్మాయికి ఆవలింతలు వస్తున్నాయ్. కళ్ళు మూతలు పడుతున్నాయ్.

"మెల్లగా భోంచేసేసరికి నిద్ర వస్తున్నది"

"నిద్రపోయి లేచేసరికి ఎంతో హాయిగా ఉంటుంది...ఇక నే పోతాను" అంటూ ఆ అమ్మాయి మొహంలోకి చూశాడు.

ఆ నల్లని కళ్ళు మూగగా ప్రశ్నించినయ్ మళ్ళీ ఎప్పుడు వస్తారూ—అని.

ఆ మూగ ప్రశ్నలో ఎంతో అమాయకత, ఆత్మీయత కన్పించింది ప్రకాష్‌కు.

"మళ్ళీ రేపు పొద్దున్నే వస్తాను. నన్నింత తొందరగా వదిలించుకోలేవు."

"ఇక్కడికి కెలా రాగలిగారు?" అని ప్రశ్నించింది ఆ తర్వాత.

ఆ అమ్మాయిని ఒక క్షణం చూశాడు—అన్నం తింటంవల్ల పాలిపోయిన మొహంలో జీవకళవచ్చింది... తెలుపు విరిగి నున్నని చెక్కిళ్ళమీద సౌంధ్యకాంతుల విభ్రమము ఉని లేచ్చురుముకున్నది.

ఆ నల్లని లావుపనిషి తన కందించిన కాగితాల విషయం గుర్తుకు వచ్చింది. ఆ కాగితాలే గనుక తనలాంటి యింకో ప్రైవేట్ డిటెక్టివ్ చేతిలోగాని లేకపోతే అడ్వంచరస్ స్పిరిట్ గల మరో యువకుని చేతిలోగాని పడినట్లయితే?—ఎంతో ఆపాయంతో బాధపడ్డాడు.

"ఆ నీ కాగితాల విషయం యీ అమ్మాయికి.. యీ సౌందర్య నిధికి...యీ అందాల రాశికి తెలియకూడదు" అనుకున్నాడు.

"మా స్నేహితుడొకడు ఈ మేడలోనే ఉంటున్నాడు. పొరపాటున యీ గది తలుపుతట్టాను."

ఆ అమ్మాయి నవ్వుతూ తలుపు మూసేసింది.

ప్రకాష్ కుడిప్రక్కకు నడిచాడు. మెట్లు ఉన్నది ఎడమ ప్రక్కన. అది గుర్తు లేదు. ఆ మాటకు వస్తే అసలే ప్రక్కకి అతను నడుస్తున్నాడో అతనికి తెలియదు.

పక్క గది ద్వారబంధంమీద కూడా అజంతా సుందరులే! అచ్చగా "అజంతా" గది ద్వారబంధం లాగానే ఉంది. ఇంకొంచెం ముందుకు పోయి చూశాడు. ఆ ద్వారబంధమూ అంతే.

ప్రకాష్ ఆశ్చర్యపోయాడు; విస్తుపోయాడు; తెల్లబోయాడు. వరండా చివరిదాకా ప్రతి ద్వారం చూస్తూ పోయాడు. అన్నీ ఒకటే. అన్నింటిమీదా అజంతా సుందరులే.

ఇంక చేసేదేమీ లేదు. మళ్ళీ యీ వరండా నుంచి క్రిందికి దిగాడు. ఆ నల్లని లావుమనిషి అక్కడే కొత్త బట్టల షాపుముందే—యింకా నిల్చుని ఉన్నాడు.

"ఈ కాగితాలు నా కెందు కిచ్చావు? అసలు వాటిమీద రాసిఉన్న ఆ "అజంతా" అనే అక్షరాల అర్థం ఏమిటి?" జేబులోంచి అత నిచ్చిన రెండు కాగితాలు చూపిస్తూ అడిగాడు.

"అదా బాబూ! ఇవాళ్టి కయిపోయినట్లుంది" అంటూ నవ్వుతూ మొదటి అంతస్థు వరండాభాగం చివర వేలెత్తి చూపించాడు.

ప్రకాష్ అటు చూశాడు. అజంతా...ఎలక్ట్రిక్ బల్బులతో వెలిగించబడి ఉంది.

"ప్రసిద్ధ చిత్రకారుడు "అజంతా" తెలుగుదేశంలో ప్రఖ్యాత చిత్రకారుడు నిన్ను అతనీతోపాటు యీ బట్టల షాపు కాగితాలతోపాటు యివి కూడా పంచమని యిచ్చాడు. "అజంతా సుందరి"...."వెలుగు నీడలు"...."శ్రామిక జీవన సౌందర్యం"—కొన్ని చిత్రాలు..చూడదగ్గ ఎగ్జిబిషన్ నండి...రేపురండి...ఆ యిదిగో బట్టల షాపు కాగితం ఒక టేదో మండావా?"

కాన్ కెలా వచ్చాడో అతనికే తెలియదు.

ఈ సంఘటన ప్రకాష్ అడ్వంచరస్ స్పిరిట్ నేమాత్రం నాశనం చేయలేదు!!

(ఓ. హెన్రీ ఆధారంగా)